తేది: 23-09-17

గౌరవనీయులైన ACB DSP తిరుపతి వారికి,

చిత్తూర్ జిల్లా, పాకాల వాస్తవ్యులైన శిల్ల మధుసూదన రెడ్డి S/o S. రవీంద్ర రెడ్డి వ్రాసుకున్న విన్నపము.

అయ్యా,

నేను పాకాల వాస్తవ్యుడను. పాకాల వాస్తవ్యులైన K.V. సుధాకర్ రెడ్డి S/o K. రామి రెడ్డి నాకు వరుసకు బాబాయి అవుతాడు. K.V. సుధాకర్ రెడ్డికి పూతలపట్టు మండలం, P. కొత్తకోట గ్రామము నందు (సర్వే నెంబర్ 1373 లోని నాలుగు హెక్టార్లలో) రోడ్డు మెటల్ క్వారి వున్నది. వారు దానిని 10 సంవత్సరముల క్రితము లీజుకు తీసుకొని వున్నారు. ఈ క్వారీకి 2014 సంవత్సరము జనవరి నెల నుండి నేను సూపర్వైసర్ గా పనిచేయుచున్నాను. ఆ క్వారీకి ఈ సంవత్సరము జులై నెలలో లీజు కాలము పూర్తి కావడంతో మరలా లీజు కొరకు 28-07-2017 నాడు మీ సేవ ద్వారా అప్లికేషన్ పెట్టుకున్నాము. తదుపరి ఈ సంవత్సరము ఆగష్టు నెలలో, చిత్తూరు Mines & Geology సర్వేయర్, RI మరియు పి.కొత్తకోట VRO, RI & తహశీల్దార్ మా క్వారీకి వచ్చి సర్వే చేసినారు. తరువాత నేను చిత్తూరు Mines & Geology AD గారి ఆఫీసులో మా క్వారి లీజు గురించి విచారించగా పూతలపట్టు మండలం తహశీల్దారు నుండి NOC రావలసి వున్నదని చెప్పినారు. తదుపరి సెప్టెంబర్ నెల రెండవ వారంలో పూతలపట్టు తహశీల్దారు శ్రీ K. సుధాకరయ్య వద్దకు వెళ్ళి NOC గురించి విచారించగా NOC ఇవ్వుటకు రూ. 2,50,000/- లు లంచముగా అడిగినాడు. లంచము ఇవ్వుట ఇష్టము లేక, నేను వెనుకకు వచ్చినాను. అదే విషయము మా బాబాయి K.V. సుధాకర్ రెడ్డికి కూడా తెలిపినాను. ఆయన సూచనల మేరకు మరలా 21-09-2017 నాడు నేను పూతలపట్టు తహశీల్దార్ శ్రీ K. సుధాకరయ్యను వారి ఆఫీసులో కలవగా ఆయన మరలా తాను ముందు అడిగిన 2.5 లక్షల రూపాయలు లంచము డబ్బు ఇస్తేనే NOC ని Mines & Geology అసిస్టెంట్ డైరెక్టర్ కి పంపుతానని లేకపోతే NOC పంపనని ఖరాఖండిగా చెప్పినాడు. నేను అంతా డబ్బు లంచముగా ఇచ్చుకోలేనని ప్రాధేయపడగా అందుకు ఆయన కనీసం 2 లక్షల రూపాయలు లంచముగా ఇస్తేనే NOC పంపుతానని చెప్పినాడు. వేరు గత్యంతరము లేక, నేను అందుకు ఒప్పుకొనగా తహశీల్దారు శ్రీ K. సుధాకరయ్య 2 లక్షల రూపాయలు లంచము డబ్బును పాకల లోని తన ఇంటికి తెచ్చి 24-09-2017 నాడు ఇమ్మని చెప్పినాడు. సదరు తహశీల్దారు కు లంచము డబ్బు ఇవ్వుట నాకు గాని మా బాబాయి కి గాని ఇష్టము లేదు. కావున మా బాబాయి సూచన మేరకు ఈ దినము అనగా 23-09-2017 నాడు ఉదయము 11 గంటలకు తిరుపతి ACB, DSP ఆఫీసుకు వచ్చి పూతలపట్టు తహశీల్దారు శ్రీ K. సుధాకరయ్య పై తగు చర్య తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

ఇట్లు

తమ విధేయుడు,

S. Madhu Sudhan Reddy
23/9/17

Received report on 23-09-2017 at 11.00 hrs

23/9/17
DSP, ACB
TPT.

Sir,

Entrusted the enquiry to Sri G. [illegible] Reddy, Inspector, ACB, Tirupati with instructions to cause enquiries about the genuineness of the complaint and his report facts and also about the antecedents of Sri Sudhakaraiah, Tahsildar, Puthalapattu Mandal, Chittoor District and report compliance.

23/9/17.
DSP, ACB
TPT.

Sir

Received report on 23-09-2017 at 11.30 hrs

Inspector of Police
ACB Tirupati 23/09/17

[illegible]

Sir,

Received report from Sri G. [illegible] Reddy, [illegible], at ACB, Tirupati on 24-04-2017 at 04.30 hours.

24/4/17
DSP, ACB
TPT

Registered the above report as a case in Cr. No. 04/RCT-TCR/2017 U/s 7 of P.C. Act 1988 of ACB, Tirupati on 24-04-2017 at 05.00 hrs [illegible] [illegible] from the competent authority and took up investigation into this case.

24/4/17
DSP, ACB
TPT